కొత్త సంగతులు



పై పెదవి పలువరసదాటి పైపైకి పోయినచోటా ముక్కుబొక్కలామాత్రం విశాలమైన ముచ్చట్లు మురిపించేచోటా మనవేడిగాలికి సరిపడ్డమెడ ఆమాత్రం జతపడ్డ చోటా గుండ్రనిభుజాలు తలపుకుతెచ్చే బాహుమూలాల్లూ వాటిసందులూ ఒక రకం మైకంసృష్టించేచోటే ఒకరాత్రి ఒకగంటగా గడిపెయ్యగలం అనడం అతియోశక్తికాదు. కనిపిస్తున్న సొగసులివి. కొత్తపిల్లగనుక కనిపించని నిశార్పయిన తక్కినసొగసుల్ని వూహించుకుని అంతటితో సంతృప్తిపడడం ఒక్కటే ప్రస్తుత కర్తవ్యం మనకి. చేతులకు అన్నన్ని గాజులున్నపిల్ల తెల్లవార్లూ సందడి సృష్టించగలదు కన్నుమూతపడకుండా దమ్మున్ననిర్మాత రాత్రి షూటింగ్స్ పెట్టుకుంటే అన్నది స్పష్టమౌతోంది కుమారి శ్రీలక్ష్మిని చూస్తుంటే!

అక్కినేని వితరణ: విఠలాచార్య వివరణ

'పత్రికలు ఒక ఫ్లాప్ అయిన చిత్రాన్ని సక్సెస్ చెయ్యలేవు. కాని ఒక చిత్రాన్ని ఖచ్చితంగా ఫ్లాప్ చెయ్యగలవు' అన్నారు యీమధ్య శ్రీ విఠలాచార్యను కలిసినప్పుడు కాగడాశర్మతో. సంభాషణ అప్పటి 'బీదలపాట్లు' నుంచి ప్రారంభమైంది. 72 లో ఆచిత్రం విడుదలైంది. విఠలాచార్య ఎంతో నమ్మకం పెట్టుకుని నాగేశ్వర్రావుతో తీసిన చిత్రమది. చిత్రం బాక్సాఫీసు దగ్గర ఫ్లాప్ అయింది. అందుకు కారణం కేవలం కాగడా అని యిప్పటికీ ఆయన నమ్మకం. కాగడాలో సమీక్ష, అందునా చిత్రం విడుదలకు చాలా రోజులు ముందే వెలువడడం పెద్ద దెబ్బ తీసిందట. 'కాగడా చిన్నా పెద్దా ఆడా మగా అందరూ చదువుతారు. కాగడా రాతలమీద పబ్లిక్‌లో ఒక నమ్మకంవుంది. కాగడా సమీక్షతో చిత్రం బాగుండలేదని ముందే ఒక నిర్ణయానికి వచ్చారు ప్రజలు. దానికితోడు నాసైమ్ కూడా బాగుండలేదు. చిత్రం దెబ్బతింది' అంటూ శ్రీ విఠలాచార్య 'అందుకే అంటున్నాను. ఒక చిత్రాన్ని గాని ఒకవ్యక్తినిగాని దెబ్బ తియ్యడం యీజీ. నిలబెట్టడం కష్టం. నష్టపోయింది నేనొక్కణ్నేకాదు. నాతో బాటు ఒకవిధంగా మీరూ అనేకమందీ కూడా నష్టపడ్డారు. ఒక సంస్థ సక్సెస్‌ఫుల్‌గా వుంటే వందలాదిమంది బ్రతగ్గలరు. సంస్థ దెబ్బతింటే ఎవరికీ ఏదీ మిగలదు' అన్నారు కొస్త విచారంగా ఎప్పటి ఆత్మీయతతో. 'మీకు నేనంటే ఎంతో గౌరవం. నాకు తెలుసు. కాని నాసైమ్ మీచేత ముందుగా అలా రాయించి వుంటుంది' అన్నారు నవ్వుతూ.

ఆ చిత్రానికి నాగేశ్వర్రావు యిచ్చిన సహకారాన్నీ, ఫెయిలైన తర్వాత ఆయన ప్రదర్శించిన వితరణశీలాన్నీ విశేషంగా గుర్తుచేసుకున్నారాయన మరొకసారి. గుర్తుచేస్తూ 'మనుషుల్లో పొరబాట్లు వుండచ్చు. జరగచ్చు. కాని ఆ పొరపాట్లనే దృష్టిలో పెట్టుకుని ద్వేషభావాన్ని పెంచుకోకూడదు. ద్వేషం ఎవరికీ మంచిదికాదు. మనకు నచ్చని వ్యక్తికూడా బాగుండాలని కోరుకోవాలి' అన్నారు. చిత్రం పూర్తయి విడుదల అయాక నాగేశ్వర్రావుకు తను యింకా యివ్వవలసిన యాభైవేలూ తీసుకువెళ్ళి యివ్వబోగా ఆయన ఒద్దని నిరాకరించారట. 'చిత్రం అంతగా దెబ్బతింది. ఎంతో నష్టపోయారు మీరు. కాగా మీనుంచి యీ యాభై వేలూ తీసుకోవడం సిగ్గుపడవలసిన విషయం. కాగా అక్కర్లేదు.' అన్నారట. శ్రీ విఠలాచార్య ఆత్మాభిమాని మొండిమనిషి. 'జయాపజయాలు దైవాధీనాలు. ఒకదాంట్లో నష్టం రావచ్చు. ఒకదాంట్లో లాభం రావచ్చు. బాగా లాభాలు వచ్చినప్పుడు మీకు అదనం యిస్తాంగనకనా! కనుక నాకు దానం ప్రకటించక యీ డబ్బు తీసుకోండి' అంటూ యిచ్చి చక్కావచ్చారట ఆయన ఒక వైపు కలతపడుతుంటే.

తర్వాత ఆరుసంవత్సరాలు గడిచాయి, అన్నపూర్ణా డిస్ట్రిబ్యూటర్లకు ఆచిత్రం తాలూకు నాలుగులక్షల అరవై వేలు బాకీ పడిపోయారు. ఇవిగాక కమీషనూ, ఆరేళ్ళకి అంత మొత్తానికి వడ్డీ చెల్లించాలి. నాలుగు లక్షల అరవై వేల రొక్కమూ తీసుకుని విఠలాచార్య విజయవాడ వెళ్ళారు సెటిల్‌మెంటుకు. శ్రీకృష్ణప్రసాద్ (అన్నపూర్ణా ఫిలిమ్స్) ఆరోజు ఆడబ్బు తీసుకోకుండా మర్నాటికి వాయిదావేసి విఠలాచార్యకు తెలియకుండా నాగేశ్వర్రావుకు హైదరాబాద్ ఫోన్‌చేశారు. చేసి సంగతి చెప్పారు. కమీషనూ యింట్రెస్టూ వగైరా ఏవీ తీసుకోవద్దనీ కేవలం అసలు సూత్రమే తీసుకోమనీ నాగేశ్వర్రావు శ్రీకృష్ణప్రసాద్‌కు చెప్పారు. మర్నాడు విఠలాచార్య తిరిగి సెటిల్‌మెంటుకు వెడితే కృష్ణప్రసాద్ కమీషనూ వడ్డీ తీసుకుందుకు తిరస్కరించారు. విఠలాచార్య ఆత్మాభిమాని అని ముందేచెప్పాం. 'మనం చేస్తున్నది వ్యాపారం. కావాలంటే వడ్డీ ఒదులుకోండి. కాని కమీషను ఒదులుకుంటామంటే నేనొప్పుకోను. నామనస్సంగీకరించదు. ఒక చిత్రంపోతే నేను చెడిపోలేదు' అన్నారట. ఏంచేస్తారు డిస్ట్రిబ్యూటర్లుమాత్రం! వడ్డీ ఒదులుకుని కమీషన్‌తోసహా బాకీ తీసుకున్నారు.

ఇప్పుడు విఠలాచార్య 'జగన్మోహిని' హైదరాబాదులో జూబ్లీకి నడుస్తోంది. తమిళ డబ్బింగ్ చిత్రం మద్రాసురాష్ట్రంలో మద్రాసు సిటీతోసహా 100 రోజులు దాటి నడుస్తోంది. తెలుగులో సుమారుగా పోయింది. ఆచిత్రం హిందీలోకి డబ్ చేసి రెండులక్షల పదిహేనువేల ప్రాఫిట్టుకు ఒకరికి అమ్మేశారు. వారు ఎ. వి. యం. వారికి ఆచిత్రాన్ని అమ్మి నాలుగైదు లక్షల ప్రాఫిట్‌కు బిజినెస్ చేసుకున్నారు. ఈనెల 18 నుంచి ప్రారంభమౌతున్న తెలుగు చిత్రం 'గంధర్వకన్య' కోసం గందరగోళంగా తిరిగేస్తున్నారు వ్యాపారస్తులు!

* * *

కమర్షియల్ ఎడ్వర్టయిజుమెంట్లు గమ్మత్తుగా సాగుతూ వుంటాయి. ఒకప్పుడు ఒక తామరమందుకంపెనీవారుతమ ప్రకటనలో రాజసులోచన ఫొటోని వాడుకున్నారు. రాజసులోచనకు అంత తామరుందా—ఎంత దురద వుందో పాపం- అని నవ్వుకున్నారు పలువురు. నిజానికి తెలిసితెలిసి ఏతారా యిలాటి ప్రకటనకు అంగీకరించదు. దృష్టిలోకివస్తే డామేజెస్ కూడా వేస్తారు. మరొకసంస్థ 'మీకు ముఖంమీద మచ్చలు వస్తున్నాయా— యీమందు వాడండి' అంటూ అప్పట్లో అందానికి మారుపేరుగా నిలబడ్డ వైజయంతిమాల ఫొటోవాడుకుంది. ఈమధ్య అలాటిదే మరో తమాషా. ఒక వ్యాపార సంస్థ జయచిత్ర ఫొటో సంపాదించి దాన్ని వారికి అవసరమైనంతవరకూ ఎన్‌లార్జి చేసుకుని ఫొటోకి మార్పులూ చేర్పులూ చేసి జయచిత్రకు ఏనాడూలేని వల్గారిటీ సృష్టించి వ్యాపార ప్రకటనలు యిచ్చుకున్నారు దృష్టిలోకి రాగానే జయచిత్ర ఆగ్రహోదగ్రురాలైపోయింది. తక్షణం డామేజస్ కోరుతూ పనిష్మెంటు యివ్వమని అర్థిస్తూ కోర్టులోకేసుకు 'తలడింది. ఏ ఒక్కరో యిలా చేస్తే తప్ప చాలా కంపెనీలకు బుద్ధిరాదు. సక్రమంగా బహిష్టు కావడంలేదా— యిదుగో మందు' అంటూకూడా ప్రముఖ తారల ఫొటోల్ని వాడుకోగలరు యిలాటివాళ్ళు. 'సుఖవ్యాధులకు అద్భుతమైన చికిత్స' అంటూ ప్రకటనమధ్య జయన ఫొటో వాడుకుంటే ఎలావుంటుంది! ఇలాటి వ్యాధుల్ని తారలు నయంచేస్తూ వుండాలి అప్పుడప్పుడైనా!

* * *

భారీ వర్షాలతో బాంక్ స్ట్రైయికులతో అల్లకల్లోలమైపోయింది యిరవై రోజులుగా పరిశ్రమ. ఇప్పటికీ బేంకులు సక్రమంగా ట్రాన్సాక్షన్స్ జరపడంలేదు. ప్రముఖ నిర్మాతలూ డిస్ట్రిబ్యూటర్లూ కూడా కటకటలాడిపోతున్నారు డబ్బుకి. ఈదేశానికి ఇందిరాగాంధీ ఎమర్జన్సీ మే అవసరం అన్నది వినిపిస్తోంది ఎక్కడ చూసినా. డిస్ట్రిబ్యూటర్లు పంపకపోతే, నిర్మాత చేతులెత్తేస్తే ఎన్నివేలమంది బ్రతుకులు బజార్నపడ్డాయో పాఠకులు యీజీగానే వూహించుకోవచ్చు. లాకౌట్లు, స్ట్రైయికులు, రైల్వే స్ట్రైయికులు, మరో స్ట్రైయికులు, మరోస్ట్రైయికులు! ఎల్. ఐ. సి. లో పెద్దస్ట్రైయికు! అందుకు తగ్గట్టు నెలకు ఏడెనిమిది రోజులు సెలవులు.! ఈ సెలవుల్లో ఎంత ప్రొడక్షన్ పుంజుకుంటుందో వూహించుకోవచ్చు! దేశం నాశనమైపోయింది జనతా వచ్చాక!

సిసింద్రీలు



ఈమె శ్రీప్రియ. బుగ్గ బంగాళాదుంపలా పుంజుకుంది బలాన్ని. ఎత్తినచెయ్యి దాని మూలంలోని రుచుల్ని ఊహలకు తెస్తోంది. విశాలమైన వీపు శిలాఫలకంలా, ముచ్చటైన నడుం మరులుగొలిపేలా 'యిచ్చిందిక్కడ చక్కటి పోజు. వెనకనుంచి పోజిచ్చినా ముందుల్లో కులికే బలాన్ని ముమ్మరంగా అంచనా వేసుకోవచ్చు. అంచనాలన్నీ అయాక 'అసలు' సొగసును యిట్టే అంతుపట్టచ్చు ఎదురూపులో చూపగల ప్రతిభ ఎంతటిదో! 'రామూ గెలుపు నీదే'లో చూస్తారు ప్రేక్షకులు !

సినిక్స్ — శాడిస్ట్స్

సృష్టికి మూలం సెక్సు. సెక్సు జీవితంలో ప్రధాన భాగం. అది లేకుండా జీవి బ్రతకలేదు. మనుషులు దాన్ని కొంచెం గుప్తంగా దాచుకుంటారు. కవులూ కళాకారులూ చిత్రకారులూ వర్ణనలలోదాని కొకవైభవాన్ని తాదాత్మ్యాన్నీ సృష్టిస్తారు. సినిమాల్లోకూడా 'సెక్సు కళ' కుఒక ప్రత్యేకతవుంది. కాని సెక్సుకు చెందినకళ అంటే వచ్చినంత భయం కొందరు సెన్సారు మెంబర్లకి. మితిమీరితే ఏదీ మంచిదికాదు. కాని అసలుకే కంపరం చెందడం పిసికిజం. "కాటుకకంటి నీరు చనుకట్టు పయింబడ' అన్నాడు సరస్వతి విచారాన్ని వర్ణిస్తూ పోతనామాత్యుడు. చనుకట్టు అంత ఉన్నతంగా లేకపోతే కంటినీరు సరాసరి కాళ్ళదగ్గర పడేదికదా! అంటే సరస్వతి ఒట్టి ప్లాట్‌ఫారం అయి కూర్చుంటుంది! తెరమీద సౌందర్యం సృష్టించాలంటే కాస్త సౌష్టవాల సంపదను ప్రదర్శించడం ఎంతైనా అవసరం. అనన్య ప్రజాభిమానం గల కాగడా యిప్పుడు కొంతమంది సెన్సారు మెంబర్లకి గవర్నమెంటు గెజెట్‌లా తయారైంది. మంచి మంచి సెక్సుకళ కులికే అందాల చిత్రాలు కాగడాలో కనిపిస్తాయి గనక ఆయాస్టిల్స్ ఏయే చిత్రాల్లోవో తమతమ బుర్రల్లో రికార్డు చేసుకుని కత్తెర్లు పట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఎదురుచూస్తూ కూర్చుంటున్నారు. ఎత్తులన్నా మొదళ్ళన్నా చచ్చిపోతున్నారు ఏవగింపుతో! 'మధురానగరిలో చల్లనమ్మబోదు' గోపికాగీతంలో గోపికల లంగాల్లోని బలమైనమొదళ్ళూ, పైపైకి పొంగే 'కనకపుంజిగ దిబ్బల్లాటి గుబ్బలూ కూడా కట్‌చేసి పారేస్తారు తల్చుకుంటే! ఎందుకో వీరికంత మంట సృష్టి వైభవాన్ని శోభయమానంగా విర్వచించే సెక్సు కళంటే!! సినిక్స్-శాడిస్ట్స్ !!

నన్ను నేనే మోసం చేసుకున్నాను

ఎంతో ఆశతో ఫీల్డులోకి వచ్చిందొకవాడు ఒక మల్లీశ్వరి. పలుచిత్రాల్లో ఓ మాదిరి పాత్రలు నటించింది. వాహినీలో ఒకనాడు స్వర్గీయ భద్రయ్య పరిచయం చేశాడు. గుమ్మటంలా ఎదిగింది విగ్రహం. కృషితో కంటిన్యూచేస్తే టాప్‌రేంక్ హీరోయిను అయేది. పొద్దుతిరుగుడు పువ్వులాటి పచ్చటి ముఖం. తూచి అతికి పెట్టున్న చక్కటి దబ్బపళ్ళు. నడుస్తుంటే మతి చెదిరిపోయేది లంగాలో కులికే చుట్టుకొత్తలకి మత్తెక్కించే పలువరసకి. 'ఏఒకణ్ణో నమ్మేసి ఫీల్డొదిలిపోయి ఎందుకు మోసం చేసుకున్నావు నిన్ను నువ్వు' అన్నాడు అడ్డదిడ్డంగా కందదుంపకి పిలకలొచ్చినట్టుగా తయారైన యీనాటి నలుగురు పిల్లలతల్లినిచూసిశర్మ 'నన్నెవరూ మోసం చెయ్యలేదు, నన్ను నేనే చేసుకున్నాను అతడిచ్చిన ఆస్తిపాస్తులు చాలనుకుని. అతడు క్రమంగా తనదారి తను చూసుకున్నాకా, నాసమకాలికులు పెద్దపెద్ద కార్లలో తిరుగుతుండడం చూస్తున్నప్పుడూ కాస్త అనిపిస్తూనేవుంది కక్కుర్తికిపోయి మోసపోయాననీ, అనవసరంగా పిల్లలతల్లినైపోయాననీ' అంది. 'పలువరసలోనూ పెదవుల్లోనూ అందం చెదరలేదు' అంటే 'తక్కినవన్నీ చెదిరిపోయినట్టేనా' అంది నవ్వుతూ. 'ఏమైనా యిప్పుడునీకు పని చెప్పాలనుకున్న వాడికి ఓ ఫుల్‌బాటిలుంచేతప్ప లాభంలేదు, కదపలేదు' అన్నాడు శర్మ. 'బుద్ధిపోదు! వయస్సుతో నిమిత్తంలేదు' అంది కొంటెగా ఓనవ్వునవ్వి ఓగిల్లు గిల్లిపోతూ !

నిజం చెప్పాలంటే నేనింకా పెద్ద మనిషి కాలేదు

ఈమాట అన్నది ముఖపత్రంలో ప్రకటించినట్టుగా శ్రీలక్ష్మికాదు. శ్రీలక్ష్ములు యిద్దరు కనిపిస్తున్నారిప్పుడు! ఈమాట అన్నది శ్రీలక్ష్మిపేరులో పోటీ తట్టుకోలేక సులక్షణగా మార్చుకుందట పేరు. ఊరు తెనాలి. మాటల్లో కాగడాశర్మనే మరిపించింది చాతుర్యంతో. 'గురువుగారూ' అంటాడు కాగడాశర్మ వెక్కిరింపుగా చూసే ఆ చేపకళ్ళల్లోకి గుచ్చిగుచ్చి చూస్తూ, సుతారంగా సాపుచేసుకుంటున్న విశాలమైన వెనకల్ని పరికిస్తూ, మాటల సందర్భంగా పొడుచుకుని పైపైకి తొంగిచూస్తున్న వక్షోవిన్యాసాల్లోకి చూస్తూ 'బాగున్నాయి' అన్నాడు. 'అమ్మా! ఆశ! నేనింకా పెద్దమనిషి కాలేదు' అంది. 'అయితే నీబొమ్మలువేసి నీకు పబ్లిసిటీ యివ్వను' అన్నాడు శర్మ. 'ఎప్పుడైనా ఎవరిచేతైనా వేయించుకుందుకు సిద్ధపడితే ముందుగా మీచేతే వేయించుకుంటాను సరా!' అంది చిలిపిగా ప్రామిస్‌గా. ఆ టైమ్ వచ్చినప్పుడేవేసి పరిచయం చేద్దాం. అంతేగామరి! మనకిమాత్రం లేదూ విషాయియమమూ కాస్తంత 'అదీ' 'యిదీ' !

ఏజంట్లకు గమనిక

పదిరోజులపాటు ఏకధారగా కురిసిన కనీవినీ ఎరుగని వర్షాల కారణంగా. ప్రజాస్వామ్యం పేరుతో సాగే రకరకాలసమ్మెలు కారణంగా, కంపోజిటర్ల కరువు కారణంగా యీసంచిక కొంచెం ఆలస్యంగా విడుదల అయింది. ఏజంట్లూ పాఠకులూ సహృదయంతో అర్థం చేసుకోగలరు. 1-2-79 సంచిక మామూలుగా మూడు రోజులు ముందే పంపిస్తాం. కొంతమంది ఏజంట్లు పైకం పంపడంలో తరచుగా ఆలస్యానికి అలవాటు పడుతున్నారు. ఇకముందు అటువంటి అశ్రద్ధకు ఫుల్‌స్టాప్ పెట్టగలరు. సకాలంలో పైకం చేరకపోతేకాపీలు కూడా ఆలస్యంగానే పంపడం జరుగుతుంది. అది మా తప్పుకాదు.

సర్క్యులేషన్ మేనేజర్, కాగడా



ఈ ఫొటోలోని శ్రీనివాస్ కొద్ది నెలలుగా కనిపించడంలేదు. కనుగొన్నవారు గొల్ల యీరమ్మ, మూలసాగరం. నంద్యాల ఆర్. యస్. కర్నూలు జిల్లా. అడ్రస్‌కు తెలుపగోర్తాము. తగినబహుమతి యివ్వబడును.